GHMC hmda Growing Global TS-bPASS
MAKAM GANGADHAR NETHA
President (GHMC)
Telangana Building Planners Association
E-mail ID : sriswamiplanners@gmail.com
SRI SWAMI ASSOCIATES
ARCHITECTS•ENGINEERS•SURVEYORS
We Undertake Building Plans, Lay-Out Plans & Permissions, LRS, BRS, Tax Assesments
వాస్తుకి బిల్డింగ్ ప్లానింగ్, నక్ష చేయబడును
డిజిటల్ లాండ్స్ సర్వే, లే-అవుట్లు,
నక్ష ప్లానింగ్ చేయబడును,
Auto DCR Online Up Loading, Pre DCR Cad Drawing
భవన నిర్మాణం దరఖాస్తు కొరకు సంప్రదించండి.
GHMC, HMDA, DTCP, TS-bpass - Layout`s, Building Permissions
H.No. 11-5-565, Bhagya Laxmi Towers, Opp: GHMC Circle Office, Saroornagar, Hyderabad - 500035
Mob : 9393929595

Happy 75th Independence Day
# క్రైమ్ THE మిర్రర్®
Voice of Anti Corruption
తెలంగాణ జిల్లాలు
శుక్రవారం 14-08-2026 | పబ్లిషింగ్ సెంటర్ : హైదరాబాద్

రైస్ మిల్లు ఓనర్లకు అధికారుల అండదండలు..?

# ఆకస్మిక తనిఖీలతో మిల్లర్లలో ఉకిరిబికిరి




- మిల్లులలో ధాన్యం నిల్వలపై అధికారుల ఫోకస్
- ప్రభుత్వ ధాన్యం మాయం చేసిన మిల్లర్‌పై కేసు నమోదు
- దాడుల నుంచి తప్పించుకునేందుకు ప్రజాప్రతినిధుల వద్దకు పరుగులు

ఆకస్మిక తనిఖీలల్లో అధికారులు



2లో

**మన ప్రాంతం – ప్రత్యేక్య ప్రతినిధి :** జిల్లాలోని పలు రైస్ మిల్లుల్లో గత కొంతకాలంగా ప్రభుత్వ ధాన్యం మాయంపై ఆరోపణలు వెల్లువత్తుతున్నాయి. ఈ ప్లలదేంలో అధికారులు సోమవారం ఆకస్మిక తనిఖీలు చేపట్టారు. మిల్లులలో నిల్వ ఉన్న ధాన్యం రికార్డులు, ఇనేవాయసులు, స్టాక్ రిజిస్టర్లు తనిఖీ చేవారు. పలు మిల్లుల్లో అవకతవకలు వెలుగులోకి కావడంతో మిల్లర్లలో ఉకిరిభికిరి కాని పరిస్థితి నెలకొంది. ప్రభుత్వ ధాన్యాన్ని ఇతరులకు విక్రయించటం, బ్లాక్ మార్కెట్ చేయటం, స్టాక్ చూపకుండా దాచిపెట్టడం పంటి ఆరోపణలపై కేసులు నమోదు చేసినట్లు అధికారులు తెలిపారు.

**మిల్లులపై సీరియస్!**
- రికార్డులు సరిగా లేనివారిపై చర్యలు
- అక్రమాలకు పాల్పడితే లైసెన్స్ రద్దు
- ప్రభుత్వ ధాన్యానికి గ్యారంటీ భద్రత

“ప్రభుత్వ ధాన్యం ఒక్క రై గింజ కూడా మాయవపకుండా చర్యలు తీసుకుంటాం. అక్రమాలకు పాల్పడేవారిపై కఠిన చర్యలు ఉంటాయి.”
– జిల్లా ఆహార సివిల్ అధికారి

# స్కాలర్షిప్స్ ఫీజురియంబర్స్మెంట్స్ బిక్ష కాదు విద్యార్థుల హక్కు

- జిల్లా వ్యాప్తంగా ఖాళీగా ఉన్న జూనియర్ కళాశాలలో లెక్చరర్ పోస్టులను భర్తీ చేయాలి
- విద్యాశాఖ మంత్రిని కేటాయించాలి
- ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి తుడుం. ప్రవీణ్






# గ్రేటర్‌లో మోస్తరు వానలు

రుతుపవన ద్రోణి ప్రభావంతో గ్రేటర్‌లో పలు చోట్ల తేలికపాటి నుంచి మోస్తరు వాన కురిసింది. కుత్బుల్లాపూర్‌లో అత్యధికంగా 1.48సెం.మీలు, కూకట్‌పల్లి రాజీవ్ గృహకల్ప ప్రాంతంలో 1.28 సెం.మీలు, అల్వాల్ టెలీకామ్ కాలనీలో 1.1 సెం.మీలు, హైదర్‌నగర్‌లో 1.0సెం.మీల చొప్పున వర్షపాతం నమోదైనట్లు టీజీడీపీఎస్ అధికారులు వెల్లడించారు.

# రైస్ మిల్లు ఓనర్లకు అధికారులు అండదండ



**వనపర్తి ఆగస్టు13 క్రైమ్ మిర్రర్ :** విజిలెన్స్ అండ్ ఎన్ఫోర్స్‌మెంట్ శాఖల దాడులు వనపర్తి జిల్లాలోని పెబ్బేరు మండలంలోని రైస్ మిల్లర్లకు కంటిమీద కునుకు లేకుండా చేస్తున్నాయి. వారం రోజులుగా జరుగుతున్న ఆకస్మిక తనిఖీలు దడ పుట్టిస్తున్నాయి.ఇప్పటికే జిల్లాలో ప్రభుత్వానికి సీఎంఆర్ పెట్టకుండా మొండికేస్తున్న పది రైస్ మిల్లులపై క్రిమినల్ కేసులు నమోదు చేయగా, తాజాగా పెబ్బేరు పట్టణంలోని ఒక రైస్ మిల్లులో 14కోట్ల కుంభకోణం జరిగింది. ఇప్పటికీ ఆ రైస్ మిల్లర్ల యజమానులు పరారీలో ఉన్నట్లు సమాచారం. అధికారులు మిల్లులపై కేసులు నమోదు చేశారు.రానున్న రోజుల్లో మరిన్ని మిల్లులపై దాడులు జరిగే అవకాశం ఉండడంతో అవినీతి, అక్రమాలకు పాల్పడిన మిల్లర్లు వణికిపోతున్నారు.రైతులు పండించిన ధాన్యం కొనుగోలు కేంద్రాల ద్వారా కొనుగోలు చేసి కస్టం మిల్లింగ్ కోసం(సీఎంఆర్)ఆయా జిల్లాల్లోని రైస్ మిల్లులకు అప్పగించారు. ఈ ధాన్యాన్ని బియ్యంగా మార్చి ప్రభుత్వ నిబంధనల ప్రకారం సీఎంఆర్ పెట్టాల్సి ఉంటుంది.అయితే, కొందరు మిల్లర్లు సకాలంలో సీఎంఆర్ పెట్టకుండా జాప్యం చేయడం, మొండికేయడం, బహిరంగ మార్కెట్‌లో అమ్ముకుంటున్నారనే ఆరోపణలు ఉన్నాయి. ఈ నేపథ్యంలో అక్రమార్కులపై ఉక్కుపాదం మోపేందుకు సిద్ధమైన విజిలెన్స్ అండ్ ఎన్ఫోర్స్ అధికారులు పక్కా ప్రణాళికతో ముందుకు సాగుతున్నారు.సీఎంఆర్ పెండింగ్ ఉన్న మిల్లర్ల జాబితాను సిద్ధం చేసి సివిల్ సప్లయ్ అధికారులతో కలిసి దాడులు నిర్వహిస్తున్నారు. ప్రభుత్వ ధాన్యాన్ని పక్కదారి పట్టించిన మిల్లర్ల గుట్టును రట్టు చేస్తున్నారు. ధాన్యం నిల్వలు, సివిల్ సప్లయ్ నిబంధనల అమలు, ప్రభుత్వానికి అప్పగించాల్సిన బియ్యం నిల్వలపై అధికారులు ప్రత్యేక దృష్టి సారించడంతో మిల్లర్లలో ఆందోళన నెలకొంది. ఎలాంటి ముందస్తు సమాచారం లేకుండా ఆకస్మిక తనిఖీలు చేస్తుండడంతో మిల్లర్లు ఉకిరిబికిరవుతున్నారు.నిల్వల్లో వ్యత్యాసం రావడంతో రైస్ మిల్లర్లపై కేసులు నమోదు చేశారు. మరోవైపు కేసుల నుంచి ఉపశమనం కల్పించాలని కొందరు మిల్లర్లు ప్రజాప్రతినిధుల వద్దకు పరుగులు పెడుతున్నట్లు సమాచారం. కాగా, ఈ తనిఖీల్లో అక్రమాలు వెలుగులోకి వస్తే కఠిన చర్యలు తీసుకుంటామని అధికారులు హెచ్చరిస్తుండడంతో మిల్లర్లలో గుబులు పట్టుకున్నది. రానున్న రోజుల్లో మరిన్ని రైస్ మిల్లులపై తనిఖీలు జరిగే అవకాశం ఉందని అధికార వర్గాల్లో జోరుగా చర్చ జరుగుతున్నది.

**మిల్లర్లలో ఆందోళన**

విజిలెన్స్ అండ్ ఎన్ఫోర్స్‌మెంట్ ఆకస్మిక దాడులతో రైస్ మిల్లర్లలో ఆందోళన నెలకొంది. ఎప్పుడు ఏ మిల్లులో తనిఖీలు జరుగుతాయోనని అవినీతికి పాల్పడిన మిల్లర్లు వణికిపోతున్నారు. ఇప్పటికే జిల్లాల్లోని రైస్ మిల్లులపై విజిలెన్స్ అండ్ ఎన్ఫోర్స్‌మెంట్ అధికారులు తనిఖీలు చేసి, నిల్వల్లో వ్యత్యాసం ఉన్న మిల్లుల యజమానులపై కేసులు నమోదు చేశారు. ముఖ్యంగా పెబ్బేరు పట్టణంలో భారీ కుంభకోణం జరగడంతో పకడ్బందీగా దాడులు చేస్తుండడంతో కొందరు మిల్లర్లు తమ వద్ద ఉండాల్సిన ధాన్యం, రికార్డులు, స్టాక్ వివరాలు సక్రమంగా ఉంచుకొనే పనిలో నిమగ్నం కాగా, మరికొందరు మిల్లర్లు సీఎంఆర్ పెట్టేందుకు సిద్ధమవుతున్నట్లు సమాచారం. ఇంకా కొందరు మిల్లర్లు దాడుల నుంచి తప్పించుకునేందుకు ప్రజాప్రతినిధుల వద్దకు వెళ్లి విజిలెన్స్ ఎన్ఫోర్స్‌మెంట్, సివిల్ సప్లయ్ అధికారులకు ఫోన్లు చేయిస్తున్నట్లు సమాచారం

# స్కాలర్షిప్స్ ఫీజురియంబర్స్మెంట్స్ బిక్ష కాదు విద్యార్థుల హక్కు



**ఖమ్మం క్రైమ్ మిర్రర్ బ్యూరో:** భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ తెలంగాణ రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా పెండింగ్ స్కాలర్షిప్స్ ఫీజు రియంబర్స్మెంట్స్ విడుదల చేయాలని రాష్ట్రవ్యాప్త కలెక్టరేట్ల ముట్టడి సందర్భంగా ఖమ్మం జిల్లా కలెక్టరేట్ ను వేలాది మంది విద్యార్థులతో ముట్టడించారు. ఈ సందర్భంగా జిల్లా కార్యదర్శి ప్రవీణ్ మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా పదివేల కోట్లకు పైగా స్కాలర్షిప్స్ రియంబర్స్మెంట్స్ బకాయిలు ఉన్నాయని రాష్ట్ర ప్రభుత్వం కమిషన్లు వచ్చే వాటికి బడ్జెట్ను కేటాయిస్తున్నారు కానీ విద్యారంగం పైన సవతి తల్లి ప్రేమను చూపిస్తున్నారని కనీసం విద్యారంగానికి మంత్రి కూడా లేనటువంటి దుస్థితి తెలంగాణ రాష్ట్రంలోనే ఉందని విద్యారంగానికి సంబంధించిన సమస్యలు ఏమైనా చెప్పుకోవాలన్న విద్యార్థి నాయకులను విద్యాశాఖ మంత్రిగా ఉన్న ముఖ్యమంత్రి కలిసేటువంటి పరిస్థితి కూడా లేదని వేల కోట్ల బకాయిలు పేరుకుపోవడం వలన ఇవాళ విద్యార్థులు అనేక సమస్యలతో సతమతమవుతున్నారని తక్షణమే వాటిని విడుదల చేయాలని. అదేవిధంగా ఖమ్మం జిల్లా వ్యాప్తంగా ఉన్న ప్రభుత్వ జూనియర్ కళాశాలలో పాఠాలు చెప్పే దానికి అన్ని సబ్జెక్టులకు లెక్చరర్స్ లేనటువంటి దుస్థితి కొనసాగుతుందని తక్షణమే ఖాళీగా ఉన్న లెక్చరర్ పోస్టులను భర్తీ చేయాలని. రాష్ట్ర ప్రభుత్వం అసెంబ్లీలో ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మధ్యాహ్న భోజన పథకాన్ని ప్రారంభిస్తామని మాటలతో కోటలు కట్టారు గాని ఎక్కడ ఆచరణలో అమలు చేస్తున్నటువంటి పరిస్థితి లేదని తక్షణమే మధ్యాహ్న భోజన పథకాన్ని ప్రారంభించాలని అన్నారు. అంతేకాకుండా ఖమ్మం నగర కేంద్రంలో ఉన్నటువంటి బీసీఈడి కళాశాల విద్యార్థినులకు హాస్టల్ వసతి లేకపోవడం వలన ఉదయం ఐదు గంటలకు గ్రౌండ్ చేయాల్సినటువంటి విద్యార్థినిలు మూడు కిలోమీటర్ల మేర నడిచి రావాల్సి వస్తుందని కళాశాలకు అనుబంధంగా బాలికల హాస్టలు ను ఏర్పాటు చేయాలని. సంక్షేమ హాస్టల్ గా చెప్పుకునే హాస్టల్ లో సంక్షేమమే కరువైందని మౌలిక సదుపాయాల కోసం ప్రత్యేక నిధులను కేటాయించాలని తెలియజేశారు. రాష్ట్ర ప్రభుత్వం ఖమ్మం జిల్లాలో ఉన్న ముగ్గురు మంత్రులు తక్షణమే స్పందించి విద్యారంగ సమస్యల పరిష్కారం దిశగా అడుగులు వేయకపోతే జిల్లాలో మంత్రులను సైతం అడ్డుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు వంకాయల రాజు రాష్ట్ర కమిటీ సభ్యురాలు సాత్విక జిల్లా ఉపాధ్యక్షులు దొంతబోయిన వెంకటేష్, ఖమ్మం డివిజన్ అధ్యక్షులు రెడ్డి పోగుల త్రినాథ్ జిల్లా కమిటీ సభ్యులు భాను శ్రీకర్ ఎస్ఆర్ఎన్ బిజిఎన్ఆర్ కళాశాల కార్యదర్శి శ్యామ్ నాయకులు లోకేష్, భరత్, గోపీచంద్, సత్యారాం, సంజు, రాగిణి, పూజిత, త్రివేణి, సింధు, భువన కీర్తి, ప్రవళిక తదితరులు పాల్గొన్నారు.



# గంజాయి సరఫరాకు వాట్సాప్ గ్రూప్..

డెడ్ డ్రాప్ పద్ధతిలో గంజాయి అమ్మకాలు.. ముఠా అరెస్ట్

హైదరాబాద్‌లో భారీ గంజాయి ముఠాను ఈగల్ ఫోర్స్ పోలీసులు పట్టుకున్నారు. నిందితులు గంజాయి సరఫరాకు ఏకంగా వాట్సాప్ గ్రూప్ ఏర్పాటు చేశారు. ఇక, ఈ ముఠాను పట్టుకునే క్రమంలో నాటకీయ పరిణామాలు చోటుచేసుకున్నాయి. దీనికి సంబంధించిన వివరాల్ని ఈగల్ ఫోర్స్ డీఎస్పీ నర్సింగ్ రావు గురువారం మీడియాకు వెల్లడించారు. ఇటీవల బేగంపేట్ ఎయిర్‌పోర్టు వద్ద గంజాయితో ఉన్న ఒక నిందితుడిని ఈగల్ ఫోర్స్ పోలీసులు అరెస్ట్ చేశారు. అతడివద్ద నుంచి 50 గ్రాముల గంజాయి స్వాధీనం చేసుకున్నారు. అతడిని అదుపులోకి తీసుకుని విచారించగా గంజాయి విక్రయిస్తున్న భారీ ముఠా వివరాలు వెల్లడించాడు. కిరణ్, దుర్గాప్రసాద్, కమలాకర్ సహా పలువురు నిందితులు గంజాయి సరఫరా చేస్తున్నట్లు తెలిపాడు. నిందితుడు ఇచ్చిన వివరాల ఆధారంగా ఈగల్ ఫోర్స్ పోలీసులు బాలానగర్‌లోని, రాజీవ్ కాలనీలో కిరణ్, ఇతర నిందితులు ఉంటున్న అపార్ట్‌మెంట్‌పై దాడులు నిర్వహించారు. దాదాపు 40 మంది పోలీసులు ఇందులో పాల్గొన్నారు. అయితే, పోలీసుల రాకను గమనించిన నిందితులు పోలీసులపైకి ప్రత్యేకంగా శిక్షణ పొందిన కుక్కల్ని వదిలాడు. ఇదే సమయంలో పోలీసుల్ని చూసిన కీలక నిందితుడు బొల్లా కిరణ్ పోలీసులపైకి దాడికి యత్నించాడు. అనంతరం అపార్ట్‌మెంట్ నాలుగో అంతస్తునుంచి దూకి ఆత్మహత్య డ్రామా ఆడినట్లు తెలుస్తోంది. అయితే, భారీగా మోహరించిన పోలీసులు నిందితులు కిరణ్, అతడి భార్యతోపాటు, కమలాకర్, దుర్గా ప్రసాద్ అనే నిందితులను అరెస్టు చేశారు. వీరి వద్ద నుంచి 14 కేజీల గంజాయి, ఒక ఎయిర్‌గన్, కార్, బైక్, స్మార్ట్‌ఫోన్లను సీజ్ చేశారు. అలాగే, ఒడిశా నుంచి హైదరాబాద్‌కు గంజాయి సరఫరా చేస్తున్న ఐదుగురు నిందితుల ముఠాను కూడా అరెస్టు చేశారు. గంజాయి సరఫరాలో కిరణ్ ముఠా చాలా చాకచక్యంగా వ్యవహరిస్తోంది. వీరు డెడ్ డ్రాప్ పద్ధతిలో విక్రయాలు సాగిస్తున్నారు. ఇందుకోసం ఒక వాట్సాప్ గ్రూప్ క్రియేట్ చేశారు. వీరు తాము నివాసం ఉంటున్న ప్రాంతాల్లో కాకుండా, ఇతర ప్రాంతాల్లో గంజాయి పెట్టి, వాటి ఫొటోలు వాట్సాప్‌లో షేర్ చేస్తున్నారు. ఆ తర్వాత మిగతా ముఠా సభ్యులు డబ్బులు చెల్లించి, ఆ గంజాయి తీసుకుంటున్నారు. వారు వినియోగదారులకు విక్రయిస్తున్నారు. బైక్ ట్యాక్సీలపై కూడా గంజాయి సరఫరా చేస్తున్నారు. మూడు బ్యాంక్ ఖాతాల ద్వారా డబ్బు స్వీకరిస్తున్నారు. 2022 నుంచి ఈ ముఠా డ్రగ్స్ విక్రయిస్తోంది. ఇప్పటివరకు వీరి వద్ద నుంచి దాదాపు 2,300 మంది డ్రగ్స్ తీసుకున్నట్లు సమాచారం. వీరి తాజా జాబితాలో ఉన్న 100 మందికి టెస్ట్ నిర్వహించగా, 72 మందికి పాజిటివ్ వచ్చినట్లు సమాచారం.




## నారాయణ విద్యాసంస్థల ఆధ్వర్యంలో ప్రతిష్టాత్మక కార్యక్రమం

**క్రైమ్ మిర్రర్ శంకర్ పల్లి:** నారాయణ విద్యాసంస్థల ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రతిష్టాత్మక "ఆహ్వానం 3.0" కార్యక్రమం విజయవంతంగా ముగిసింది. ఈ కార్యక్రమంలో విద్యార్థులు తమ ప్రతిభను చాటుకున్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా విద్యార్థులకు వివిధ రకాల పోటీలు నిర్వహించి, ప్రతిభ కనబరిచిన విద్యార్థులను అభినందించారు. ఈ కార్యక్రమంలో భాగంగా నారాయణ విద్యాసంస్థల విద్యార్థులు పాల్గొని రాణించారు. అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ప్రత్యేకంగా బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో విద్యార్థులు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ అధికారులు, విద్యాసంస్థల ప్రతినిధులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు. విద్యార్థుల్లో దాగి ఉన్న ప్రతిభను వెలికితీసేందుకు ఇలాంటి కార్యక్రమాలు ఎంతో ఉపయోగపడతాయని నిర్వాహకులు తెలిపారు. కార్యక్రమంలో పాల్గొన్న వారిలో డి.జి.ఎం. శ్రీనివాసమూర్తి, ఆర్ఎన్డి హెడ్ ఆఫ్, సీనియర్ సిబ్బంది, కోఆర్డినేటర్లు, ఎడ్యుకేషన్ ప్రిన్సిపల్స్ తదితరులు పాల్గొన్నారు. విద్యార్థుల ప్రతిభను అభినందిస్తూ వారికి శుభాకాంక్షలు తెలిపారు.

## బాలయ్య దశదినకర్మలో పాల్గొన్న ఉద్యమకారుల ఫోరం నాయకులు

**యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో, ఆగష్టు 13(క్రైమ్ మిర్రర్):** ఉద్యమకారుల ఫోరం యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షుడు గంధ మల్ల బాలయ్య ఇటీవల అనారోగ్యంతో మరణించగా గురువారం ఆయన స్వగ్రామం లింగరాజు పల్లి లో దశదినకర్మ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఉద్యమకారుల ఫోరం నాయకులు హాజరై ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర ఉపాధ్యక్షుడు జోగు అంజన్న, ఉమ్మడి నల్లగొండ జిల్లా అధ్యక్షుడు శీలం స్వామి మాట్లాడుతూ గంధ మల్ల బాలయ్య ఉద్యమకారుల ఆకాంక్షలు నెరవేర్చేందుకు ఉద్యమకారుల ఫోరం ఇచ్చిన ప్రతి కార్యక్రమంలో ఉత్సాహంగా పాల్గొని ఉద్యమకారులకు స్ఫూర్తినిచ్చేవాడని ఆయన స్ఫూర్తితో ఉద్యమకారుల హక్కులు సాధించేందుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలి అన్నారు. ఈ కార్యక్రమంలో ఉద్యమకారుల ఫోరం మండల అధ్యక్షుడు మారగోని శ్రీనివాస్ గౌడ్, బీసి సంఘం అధ్యక్షుడు సాయిని యాదగిరి, ఉద్యమకారుల ఫోరం నాయకులు బొడిగెసుదర్శన్, ఫోరం జిల్లా నాయకులు బొడ్డుపల్లి లింగయ్య, కదిరేని స్వామి, రామన్నపేట ఉద్యమకారుల ఫోరం మండల అధ్యక్షుడు నోముల శంకర్ ,కొండూరు సత్తయ్య, నీలమ్మ, ఎదురుగట్ల యాదగిరి, పల్లెర్ల రామచందర్, సందయ్య,లక్ష్మయ్య, తదితరులు పాల్గొన్నారు.




# తలకు గాయమైతే నిర్లక్ష్యం వద్దు.. ప్రాణం పోవచ్చు!

**తలకు దెబ్బ.. ప్రాణం మీదకు తెచ్చింది! 14 ఏళ్ల బాలుడికి అత్యవసర శస్త్రచికిత్సబి**

**మృత్యువు అంచుల నుంచి బాలుడిని కాపాడిన యశోదా వైద్యులు**

**కోదాడ రిపోర్టర్, ఆగస్టు 13 (క్రైమ్ మిర్రర్):** రోడ్డు ప్రమాదంలో తలకు గాయమైనప్పుడు బయటకు గాయం కనిపించకపోయినా నిర్లక్ష్యం చేయొద్దని వైద్యులు హెచ్చరిస్తున్నారు. పుర్రె లోపల రక్తస్రావం జరిగి మెదడుపై ఒత్తిడి పెరిగితే ప్రాణాపాయం సంభవించే అవకాశం ఉందని తెలిపారు. సూర్యాపేట జిల్లా కోదాడకు చెందిన 14 ఏళ్ల మల్లెబోయిన తేజ దురాజ్‌పల్లి సమీపంలో రోడ్డు ప్రమాదానికి గురై తీవ్రంగా గాయపడి స్పృహ కోల్పోయాడు. మూర్ఛ రావడంతో మలక్‌పేట్ యశోదా సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రికి తరలించగా.. పరీక్షల్లో పుర్రె లోపల భారీగా రక్తం పేరుకుపోయి మెదడుపై తీవ్ర ఒత్తిడి ఏర్పడినట్లు వైద్యులు గుర్తించారు. మెదడు సహజ స్థానంలో నుంచి పక్కకు జరిగినట్లు నిర్ధారించారు. పక్కటెముక విరగడంతో ఊపిరితిత్తి చుట్టూ గాలి చేరినట్లు గుర్తించారు. డా. శ్రీనివాస్ బొట్ల నేతృత్వంలోని వైద్యబృందం అత్యవసరంగా క్రానియోటమీ చేసి మెదడుపై ఒత్తిడి కలిగిస్తున్న రక్తాన్ని తొలగించింది. దెబ్బతిన్న పుర్రె ఎముకను టైటానియం ప్లేట్లు, స్క్రూలతో పునర్నిర్మించారు. ఊపిరితిత్తి సమస్యకు చికిత్సతో పాటు శ్వాసమార్గ నిర్వహణ కోసం ట్రాకియోస్టమీ చేశారు. న్యూరోసర్జరీ, క్రిటికల్ కేర్, కార్డియోథొరాసిక్, పీడియాట్రిక్స్ విభాగాల వైద్యులు సమన్వయంతో చికిత్స అందించి బాలుడి ప్రాణాలను కాపాడారు. ప్రతి నిమిషం





కీలకంప్రమాదం తర్వాత స్పృహ కోల్పోవడం, మూర్ఛ, అసాధారణ మగత, వాంతులు వంటి లక్షణాలు కనిపిస్తే వెంటనే ఆసుపత్రికి తరలించాలని డా. శ్రీనివాస్ బొట్ల సూచించారు. సకాలంలో పరీక్షలు, అత్యవసర న్యూరోసర్జరీ అందితే శాశ్వత మెదడు నష్టాన్ని నివారించవచ్చని యశోదా మలక్‌పేట్ ఆసుపత్రి అసోసియేట్ వైస్ ప్రెసిడెంట్ శ్రీనివాస్ చిదుర తెలిపారు. ఈ కార్యక్రమంలో డా. శ్రీనివాస్ బొట్ల (న్యూరోసర్జన్), వాసుకిరణ్ రెడ్డి, వెంకటేశ్వర్లు, ప్రకాష్ పాల్గొన్నారు.

# మాదిగల భూములు మాదిగలకే కేటాయించాలి: ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి

**క్రైమ్ మిర్రర్, ఎల్బీనగర్,ఆగస్ట్ 13;** రంగారెడ్డి జిల్లా హయత్‌నగర్ మండల పరిధిలోని హన్మగల్--హయత్‌నగర్ ముదిరాజ్ కాలనీ సమీపంలోని సర్వే నంబర్ 255/1లో ఉన్న మాదిగల భూములను మాదిగలకే కేటాయించాలని ఎల్బీనగర్ శాసనసభ్యులు దేవిరెడ్డి సుధీర్ రెడ్డి డిమాండ్ చేశారు. సర్వే నంబర్ 255/1లో మొత్తం 74 ఎకరాల 37 గుంటల భూమి ఉందని, అందులో రైతులు తమ అవసరాల నిమిత్తం 56 ఎకరాల మేర భూమిని విక్రయించారని తెలిపారు. మిగిలిన 18 ఎకరాల్లో కొంత భూమిని రైతులు సాగు చేస్తుండగా, మరికొంత భాగాన్ని తమ అవసరాల కోసం విక్రయించారని పేర్కొన్నారు. ప్రస్తుతం భూమిలో కొంత భాగం ఖాళీగా కనిపిస్తుండటంతో ప్రభుత్వం స్వాధీనం చేసుకునేందుకు ప్రయత్నిస్తోందని ఆరోపిస్తూ పలువురు బాధిత రైతులు, కొనుగోలుదారులు ఇటీవల సుధీర్ రెడ్డిని కలిసి తమ సమస్యను వివరించారు. ఈ నేపథ్యంలో ఆయన గురువారం సదరు ప్రాంతాన్ని సందర్శించి బాధిత రైతులు, కొనుగోలుదారులతో మాట్లాడారు. ప్రభుత్వంతో పోరాడైనా సమస్యను పరిష్కరించి బాధితులకు న్యాయం జరిగేలా చూస్తానని సుధీర్ రెడ్డి హామీ ఇచ్చారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలోనూ ఈ రైతుల సమస్యపై ప్రభుత్వంతో మాట్లాడి తగిన న్యాయం జరిగేలా కృషి చేసిన విషయాన్ని ఆయన గుర్తుచేశారు. ప్రస్తుతం రైతులకు ఎలాంటి చట్టపరమైన హక్కులు లేకుండా వారి భూములను స్వాధీనం




చేసుకునేందుకు ప్రభుత్వం ప్రయత్నిస్తోందని సుధీర్ రెడ్డి ఆరోపించారు. పేదల హక్కులను పరిరక్షించడం ప్రభుత్వ బాధ్యత అని, బాధితులకు న్యాయం జరిగే వరకు తమ పోరాటం కొనసాగుతుందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో హయత్‌నగర్ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు చెన్నగాని శ్రీధర్ గౌడ్, మల్లీశ్వరి రెడ్డి, ప్రదీప్, మధు, ఇంద్రకరణ్, మల్లేష్‌తో పాటు రైతులు నగేష్, స్కైలాబ్, శ్రీరాములు, శ్యామ్, ప్రవీణ్, గంగాని శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# రాయదుర్గం ప్రశాంత్ నగర్‌లో ఘనంగా ఎల్లమ్మ పూజలు.

**రాయదుర్గం క్రైమ్ మిర్రర్ :** రాయదుర్గం పరిధిలోని ప్రశాంత్ నగర్‌లో శ్రీను ఆరునా దంపతులు ఆధ్వర్యంలో ఎల్లమ్మ పూజలు ఉత్సవాలు భక్తి శ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. తెల్లవారుజాము నుండే భక్తులు అమ్మవారికి ప్రత్యేక పూజలు చేసి, డప్పు చప్పుళ్లతో, భక్తి శేద్ధాలతో ఊరేగింపుగా వెళ్లారు. ఈ సందర్భంగా మేకపోతు బలి ఇచ్చి, బోనం సమర్పించి తమ మొక్కులు చెల్లించుకున్నారు. ఉత్సవంలో ఆండాలమ్మ శివశక్తులు రంగంలోకి వచ్చి భవిష్యత్ వాణిని తెలపడంతో భక్తులు పులకించిపోయారు. భవిష్యత్తు విన్యాసాలు, సంప్రదాయ నృత్యాలతో ప్రశాంత్ నగర్ మొత్తం జాతర శోభను సంతరించుకుంది. ఈ కార్యక్రమంలో బొగ్గులు డప్పు సప్పులతో అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. పూజలో పెద్ద సంఖ్యలో మహిళలు, యువకులు పాల్గొని అమ్మవారి తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. అనంతరం అన్నదాన కార్యక్రమం కూడా నిర్వహించారు.



# దేశాన్ని మార్చే శక్తి యువతరానికే ఉంది : ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం

### మునుగోడులో ఏఐవైఎఫ్ జిల్లా 15 వ మహాసభ



**మునుగోడు క్రైమ్ మిర్రర్ :** కేంద్రంలో బీజేపీ అధికారంలోకి రాగానే 2 కోట్ల ఉద్యోగాలు ఇస్తామని,, తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే 2 లక్షల ఉద్యోగాలు ఇస్తామన్న వాగ్దానాలు ఎక్కడ పోయావని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలపై సిపిఐ జిల్లా కార్యదర్శి,ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం మండిపడ్డారు. మునుగోడు మండల కేంద్రంలో ఘనంగా అఖిల భారత యువజన సమాఖ్య ఏఐవైఎఫ్ నల్లగొండ జిల్లా మహా సభ నిర్వహించారు. చౌరస్తాలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలు వేసి బారి ర్యాలీతో మహా సభ జరుగుతున్న సత్య ఫంక్షన్ హాల్ కు చేరుకొని,ఆవరణలో ఏర్పాటు చేసిన పతాకాన్ని ఏ ఐ వై ఎఫ్ రాష్ట్ర ప్రధానకార్యదర్శి కే ధర్మేంద్ర ఆవిష్కరించి ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడారు.. కేంద్ర రాష్ట్రాల్లో నిరుద్యోగులు గతంలో 7 శాతం ఉంటే ఇప్పుడు 38 శాతం పెరిగింది.యువతరం విద్యా సమస్యలపై పోరాటాలకు సిద్ధం కావాలన్నారు.జిల్లా మహా సభను ఉద్దేశించి సిపిఐ జిల్లా కార్యదర్శి ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం మాట్లాడుతూ..పోరాటాలు చేయాలంటే యువకులే ముందుకు రావాలి..రాజకీయ ప్రక్షాళన చేసే శక్తి ఎవరికి వుంది అంటే అది యువకులకే అని గుర్తుకు తెచ్చారు. యువకుల పాత్ర విద్యార్థుల పాత్ర చాలా కీలకం,,ప్రపంచంలో యువకుల పాత్ర చాలా కీలకం,భారత దేశ చరిత్ర తిరగరాసిన చరిత్ర యువకులది అన్నారు..దేశాని మార్చే శక్తి యువకులకు ఉంది అన్నారు..కోట్ల రూపాయలు పిప్పిచేసి విద్య వైద్యాన్ని ప్రవేట్ పరం చేశారు.భారతదేశ ప్రజలంతా కూడా కమ్యూనిస్టు ఉద్యమాలపై చూస్తున్నారని గుర్తుకు తెచ్చారు..మునుగోడు నియోజకవర్గంలో ఉన్న ఫార్మా కంపెనీలపై బలమయిన పోరాటాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు.గ్రామాల్లో డబ్బుకు ఓట్లు వేసే పద్ధతికి వ్యతిరేకంగా పోరాటాలు చేయాలని,సమరశీల పోరాటాలకు ముందుకు రావాలి .రాష్ట్రంలో కాంగ్రెస్ కు వ్యతిరేకంగా ప్రజలు తిరుగుబాటు అవుతున్నారని, ప్రజా ఉద్యమాలకు పోరాటాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు.. ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి తిరుపాటి వెంకటేశ్వర్లు,గడ్డం నవీన్,షరీఫ్,నవీన్,రైతు సంఘం జిల్లా కార్యదర్శి గురిజ రామచంద్రం,మండల కార్యదర్శి చాపల శ్రీను,దుబ్బ వెంకన్న, గోపగాని ఉదయ్ గౌడ్, జిల్లా,మండల నాయకులు పాల్గొన్నారు.

# మునుగోడులో ఘనంగా చిన్నారుల 'హర్ ఘర్ తిరంగా' యాత్ర

### దేశభక్తి భావనతో మార్మోగిన వీధులు



**మునుగోడు క్రైమ్ మిర్రర్ :** మునుగోడు మండల కేంద్రంలో భారత ప్రధాని నరేంద్ర మోదీ పిలుపు మేరకు 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను పురస్కరించుకుని 'హర్ ఘర్ తిరంగా' యాత్రను గురువారం వైభవంగా నిర్వహించారు. స్థానిక పాఠశాలల విద్యార్థినీ విద్యార్థులు, ఉపాధ్యాయులు, బిజెపి నాయకులు మరియు ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా వివిధ పాఠశాలల విద్యార్థులు చేతుల్లో జాతీయ జెండాలు చేబూని, మునుగోడు పురవీధుల్లో భారీ ర్యాలీ నిర్వహించారు. విద్యార్థుల దేశభక్తి నినాదాలతో మండల కేంద్రం మార్మోగింది. అనంతరం స్థానిక అంబేద్కర్ చౌరస్తా వద్ద విద్యార్థులు, నాయకులు భారీ మానవహారంగా ఏర్పడ్డారు. అందరూ 'వందేమాతరం' గీతాన్ని ఆలపించి, భారత్ మాతాకీ జై అంటూ చేసిన నినాదాలు ప్రతీ ఒక్కరిలో దేశభక్తి ఉప్పొంగేలా చేశాయి. భారతీయ జనతా పార్టీ మునుగోడు మండల అధ్యక్షులు పెంబళ్ల జానయ్య ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో జిల్లా, మండల స్థాయి నాయకులు పాల్గొని మాట్లాడారు."ఎందరో త్యాగధనులు, మహానుభావుల పోరాట ఫలితంగానే నేడు మనం స్వేచ్ఛా వాయువులు పీలుస్తూ స్వాతంత్ర్య దినోత్సవాన్ని జరుపుకుంటున్నాం.ప్రాణాలను సైతం లెక్కచేయకుండా దేశ స్వాతంత్ర్యం కోసం పోరాడిన అమరవీరులను స్మరించుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉంది.నేటి యువత,విద్యార్థులు జాతీయ సమైక్యతను, దేశభక్తిని పెంపొందించుకోవాలి" అని పిలుపునిచ్చారు. ప్రధాని నరేంద్ర మోదీ పిలుపు మేరకు ప్రతీ ఇంటిపై జాతీయ జెండాను ఎగురవేసి దేశభక్తిని చాటుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా, మండల నాయకులు,దూడల బిక్షం గౌడ్,గోలి లింగస్వామి,పెంబళ్ల బిక్షం, బీజేవైఎం జిల్లా అధ్యక్షుడు కంబాల సతీష్ యాదవ్,,అక్కెనపల్లి సతీష్,కంభంపాటి నరసింహ, అంతిరెడ్డి మాదగోని నరేందర్ గౌడ్,కర్నాటి లింగయ్య,బిసం కృష్ణ, బోలుగూరి శేఖర్,పెరుమాళ్ళ శ్రీరామ్ కుమార్, శంభు,శంకర్,కర్నాటి శేఖర్,వివిధ పాఠశాలల, ఉపాధ్యాయులు, ప్రజాప్రతినిధులు, యువకులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# ఉపాధ్యాయ విద్యారంగా సమస్యలను వెంటనే పరిష్కరించాలి.

**జిల్లా స్టీరింగ్ కమిటీ సభ్యులు,**

**ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ -**

**బోయ రాములు**




**సంస్థాన్ నారాయణపూరశీ, ఆగష్టు13(క్రైమ్ మిర్రర్):** ఉపాధ్యాయ విద్యారంగా సమస్యల పరిష్కరించడం కోసం ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ ఆధ్వర్యంలో నారాయణపూరశీ మండల తహశీల్దార్ కి మెమోరాండం అందచేయడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా స్టీరింగ్ కమిటీ సభ్యులు బోయ రాములు మాట్లాడుతూ ప్రభుత్వం పి ఆర్ సి రిపోర్టును తెప్పించుకొని వెంటనే అమలు చేయాలని అలాగే పెండింగ్ లో ఉన్న 6 డీ ఏ లను ప్రకటించాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా ఎన్నికల మేనిపెస్టో లో ఇచ్చిన హామీ ప్రకారం సి పి యస్ విధానాన్ని రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని , ప్రాథమిక పాఠశాలలో తరగతికి ఒక టీచర్ ను ఏర్పాటు చేయాలని కేజీవిబి గురుకుల ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారించాలని,హెల్త్ కార్డ్ అన్ని రిఫరల్ హాస్పిటల్స్ లో వెంటనే అమలు అయ్యో విధంగా చూడాలని ప్రభుత్వాన్ని కోరాము. ఉపాధ్యాయుల సమస్యల పరిష్కరించడం కోసం ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ ఆధ్వర్యంలో దశలవారీగా నిరసన కార్యక్రమాలు నిర్వహిస్తున్నాము కావున ప్రభుత్వం వెంటనే స్పందించి ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారించాలని కోరారు..ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ సభ్యులు బొమ్మగాని ముత్యాలు, ప్రభాకర్,వంశీకృష్ణ, అమృత చారి,బిక్షం రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఈ నేల 18న ఎమ్మార్పీఎస్ చౌటుప్పల్ మండల సదస్సు...



**యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో, ఆగష్టు 13(క్రైమ్ మిర్రర్):** చౌటుప్పల్ మండలం కేంద్రంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ భవన్ వెదీకగా చౌటుప్పల్, నారాయణపురం, రెండు మండలాలకు సంబంధించి సమావేశం నిర్వహిస్తున్నామని, ఎమ్మార్పీఎస్ నారాయణపురం, చౌటుప్పల్ మండల్ ఇన్చార్జి, బోయ లింగస్వామి మాదిగ ఒక ప్రకటనలో తెలిపారు.సమావేశంలో రెండు మండలాలకు సంబంధించి మండల కమిటీ అధ్యక్షులను నియమిస్తామని ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మార్పీఎస్, ఎం ఎస్ పి, జిల్లా ఇన్చార్జి బిర్రు మహేందర్ మాదిగ పాల్గొంటారు. కాబట్టి ఈ కార్యక్రమంలో చౌటుప్పల్ నారాయణపురం రెండు మండలాల పరిధిలో ఉన్నటువంటి ఎమ్మార్పీఎస్ మరియు అనుబంధ సంఘాల నాయకులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయగలరని విజ్ఞప్తి చేస్తున్నాము.

# బట్టుపోతుల నరసింహ సేవలు మరువలేనివి

**మునుగోడు క్రైమ్ మిర్రర్:** వెల్మకన్నె గ్రామ అభివృద్ధిలో కాంగ్రెస్ సీనియర్ నేత బట్టుపోతుల నర్సింహ సేవలు మరువలేని అని కాంగ్రెస్ సేవాదళ్ మండల అధ్యక్షుడు రావుల పర్వతాలు అన్నారు. బట్టుపోతుల నర్సింహ 5వ వర్ధంతి సందర్భంగా బస్టాండ్ సెంటర్ లో ఉన్న ఆయన విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. కాంగ్రెస్ పార్టీ బలోపేతం కోసం చివరి వరకు కృషి చేశారని గుర్తు చేశారు. గ్రామంలో దళితులకు కుటుంబానికి రెండు ఎకరాల భూమి ఇప్పించడం కోసం నర్సింహ కృషి ఎంతో గొప్పదని కొనియాడారు. కార్యక్రమంలో సీనియర్ జర్నలిస్ట్ బట్టుపోతుల ప్రదీప్, గ్రామ కాంగ్రెస్ అధ్యక్షుడు షేక్ నూర్ మహ్మద్, సీనయర్ కాంగ్రెస్ నేతలు దెంద బీరప్ప, టేకుమట్ల శ్రీరాములు, మండల యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు బాలం మహేష్,సిపిఎం పార్టీ సీనియర్ నాయకులు పర్సగోని యాదగిరి, బీమనపెల్లి యాదయ్య,భీమనపల్లి నర్సింహ, షేక్ హుస్సేన్, కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.



# కనకదుర్గ ఆలయంలో వరలక్ష్మి వ్రతం ప్రత్యేక పూజలు

**శ్రావణమాసం సందర్భంగా ఘనంగా ఏర్పాట్లు**

**చైర్మన్ ఆంజనేయులు గౌడ్**



**చిట్యాల క్రైమ్ మిర్రర్:** చిట్యాల కనకదుర్గ సెంటర్‌లోని కనకదుర్గ అమ్మవారి దేవాలయంలో శ్రావణ మాసం సందర్భంగా వరలక్ష్మి వ్రత మహోత్సవాలను వైభవంగా నిర్వహించనున్నట్లు ఆలయ చైర్మన్ మారగోని ఆంజనేయులు గౌడ్ తెలిపారు. ప్రతి శుక్రవారం ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఆగస్టు 14న శాకాంబరి అలంకరణ, గోపూజ, ఆగస్టు 21న సామూహిక వరలక్ష్మి వ్రతం, ఆగస్టు 28న కుంకుమార్చన, సెప్టెంబర్ 4న పుష్పాభిషేకం, సెప్టెంబర్ 11న 108 లీటర్ల ఆవుపాలతో క్షీరాభిషేకం నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. మొదటి శుక్రవారం కార్యక్రమానికి ప్రభుత్వ విప్, నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం హాజరవుతారని తెలిపారు. అర్చకులు దౌలతాబాద్ వాసుదేవ శర్మ ఆధ్వర్యంలో పూజలు జరుగుతాయని పేర్కొన్నారు. కార్యక్రమాలను ఆలయ కమిటీ డైరెక్టర్లు గంజి వెంకటేశం, బుద్ధ విమల కృష్ణమూర్తి, వరకాంతం నరసింహారెడ్డి, రుద్రారపు లింగయ్య, జిట్ట సాయిలు, బెలిదే సత్యనారాయణ పర్యవేక్షిస్తారని చైర్మన్ తెలిపారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని ఉత్సవాలను విజయవంతం చేయాలని ఆంజనేయులు గౌడ్ కోరారు.

# కృష్ణ గోపాల్ సేవా సమితి ఆధ్వర్యంలో 1,000 మంది విద్యార్థులకు అల్పాహార సేవ

**క్రైమ్ మిర్రర్, ఎల్బీనగర్, ఆగస్టు 13:** కృష్ణ గోపాల్ సేవా సమితి ఆధ్వర్యంలో గురువారం రెండు ప్రాంతాల్లో అల్పాహార సేవా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమాల్లో సుమారు 1,000 మంది విద్యార్థులు, పిల్లలకు పోషకమైన అల్పాహారం అందించారు. సాహెబ్‌నగర్, వనస్థలిపురంలోని ప్రభుత్వ పాఠశాలలో సుమారు 600 నుంచి 700 మంది విద్యార్థులకు ఉదయం అల్పాహారం అందించారు. ఈ కార్యక్రమంలో సమితి అధ్యక్షులు డాక్టర్ కపిల్ కుమార్ అగర్వాల్, కార్యవర్గ సభ్యులు పాల్గొని సేవా కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించారు. అదేవిధంగా పేద, అనాథ పిల్లల పాఠశాలలో సుమారు 300 మంది పిల్లలకు అల్పాహారం అందించారు. తమకు పోషకమైన అల్పాహారం అందించినందుకు పిల్లలు కృష్ణ గోపాల్ సేవా సమితి సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు. మానవ సేవే మాధవ సేవ అనే స్ఫూర్తితో సమాజంలోని అవసరమైన వారికి సేవ చేయడం తమ సమితి ప్రధాన లక్ష్యమని నిర్వాహకులు తెలిపారు. పుట్టినరోజు, వివాహ వార్షికోత్సవం, జ్ఞాపకార్థ దినం లేదా ఇతర ప్రత్యేక సందర్భాలను సేవా కార్యక్రమాలుగా నిర్వహించాలనుకునే వారు సమితిని సంప్రదించవచ్చని పేర్కొన్నారు.



# కొత్తపేటలో ఘనంగా హర్ ఘర్ తిరంగా ర్యాలీ

**దేశభక్తి నినాదాలతో మార్మోగిన వీధులు -- విద్యార్థులు ఉత్సాహభరితముగా పాల్గొన్నారు**



**క్రైమ్ మిర్రర్, ఎల్బీనగర్,ఆగస్ట్ 13;** ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పిలుపు మేరకు హర్ ఘర్ తిరంగా కార్యక్రమంలో భాగంగా కొత్తపేట డివిజన్‌లో బీజేపీ ఆధ్వర్యంలో హర్ ఘర్ తిరంగా ర్యాలీ ఘనంగా నిర్వహించారు. బీజేపీ కొత్తపేట డివిజన్ అధ్యక్షుడు మంచి రాజేష్ కుమార్, డివిజన్ ప్రధాన కార్యదర్శి గట్టు మహేష్ కుమార్ ఆధ్వర్యంలో జరిగిన ఈ ర్యాలీలో డివిజన్ మాజీ కార్పొరేటర్ నాయకోటి పవన్ కుమార్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. మారుతి నగర్‌లోని కృష్ణవేణి టాలెంట్ స్కూల్ నుంచి ప్రారంభమైన ర్యాలీ మారుతి నగర్ చౌరస్తా మీదుగా జైన్ మందిర్ వీధుల వరకు కొనసాగింది. బీజేపీ నాయకులు, కార్యకర్తలు, జిల్లా నాయకులు, శక్తి కేంద్రాల ఇన్‌చార్జ్‌లు, బూత్ కమిటీ సభ్యులతో పాటు విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. కృష్ణవేణి టాలెంట్ స్కూల్ విద్యార్థులు చేతుల్లో జాతీయ జెండాలను పట్టుకుని "వందేమాతరం", "జై జవాన్", "జై కిసాన్" అంటూ దేశభక్తి నినాదాలు చేస్తూ ర్యాలీలో ఉత్సాహంగా పాల్గొన్నారు. దీంతో కొత్తపేట వీధులు తిరంగాలతో కళకళలాడగా, దేశభక్తి నినాదాలతో పరిసర ప్రాంతాలు మార్మోగాయి. ఈ సందర్భంగా నాయకోటి పవన్ కుమార్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ తమ ఇళ్లపై జాతీయ జెండాను ఎగురవేసి దేశం పట్ల తమ గౌరవాన్ని చాటుకోవాలని పిలుపునిచ్చారు. ప్రతి ఇంటిపై తిరంగా రెపరెపలాడేలా హర్ ఘర్ తిరంగా కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని విద్యార్థులను కోరారు. ర్యాలీలో విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొని దేశం పట్ల తమకున్న గౌరవాన్ని, జాతీయ జెండాపై అభిమానాన్ని చాటడం ఆకట్టుకుంది. కార్యక్రమాన్ని విజయవంతం చేసిన విద్యార్థులకు, ర్యాలీకి సహకరించిన కృష్ణవేణి టాలెంట్ స్కూల్ యాజమాన్యానికి పవన్ కుమార్ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

# విద్యార్థులకు షూస్, ల్యాప్‌టాప్‌లు అందజేసిన సర్పంచ్ సురేందర్ గౌడ్, ఇవాన్సీస్ సంస్థ ప్రతినిధులు






**క్రైమ్ మిర్రర్ శంకర్ పల్లి :** విద్యార్థులు ప్రభుత్వం అందిస్తున్న సదుపాయాలను సద్వినియోగం చేసుకొని ఉన్నత శిఖరాలను అధిరోహించాలి: పర్వేద సర్పంచ్ సురేందర్ గౌడ్, ఉప సర్పంచ్ సునీత వెంకట్ రెడ్డి పర్వేద జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు షూస్ పంపిణీ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. పర్వేద సర్పంచ్ సురేందర్ గౌడ్, ఉప సర్పంచ్ సునీత వెంకట్ రెడ్డి విద్యార్థులకు షూస్‌ను వితరణ చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ సురేందర్ గౌడ్ మాట్లాడుతూ ప్రభుత్వం విద్యార్థులకు అందిస్తున్న పాఠ్యపుస్తకాలు, నోట్‌బుక్స్, షూస్ వంటి సదుపాయాలను సద్వినియోగం చేసుకొని కష్టపడి చదవాలని సూచించారు. పరీక్షల్లో మంచి ఫలితాలు సాధించి గ్రామానికి, తల్లిదండ్రులకు, పాఠశాలకు మంచి పేరు తీసుకురావాలని విద్యార్థులను కోరారు. పర్వేద పాఠశాల అభివృద్ధికి తమ సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని తెలిపారు. అదేవిధంగా ఇవాన్సీస్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ సాఫ్ట్‌వేర్ సంస్థ ఆధ్వర్యంలో పర్వేద జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు 10 ల్యాప్‌టాప్‌లు బహూకరించారు. నేటి విద్యారంగంలో సాంకేతిక పరిజ్ఞానం ఎంతో కీలకంగా మారిందని, విద్యార్థులు డిజిటల్ తరగతులను వినియోగించుకొని ఆధునిక విద్యను అభ్యసించాలనే మంచి ఉద్దేశంతో ల్యాప్‌టాప్‌లను అందజేస్తున్నట్లు సంస్థ ప్రతినిధులు తెలిపారు. విద్యార్థులకు అవసరమైన సాంకేతిక సదుపాయాలను అందించడం ద్వారా వారి విద్యాభ్యాసానికి మరింత ప్రోత్సాహం లభిస్తుందని పాఠశాల ఉపాధ్యాయులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు నర్సింగరావు, ఏఏపీసీ చైర్మన్ మంజుల, గ్రామ వార్డు సభ్యులు రవి, కిట్టు, సత్యనారాయణ, శ్రీనివాస్, పంచాయతీ కార్యదర్శి, వసంత ఇవాన్సీస్ సంస్థ ప్రతినిధి మల్లికార్జున్ బృందం, ఉపాధ్యాయులు శ్రీధర్ రెడ్డి, శ్రీనివాస్ చారి, నందు, విశ్వనాథ్, కవిత, కాంచన లక్ష్మి, బసవరాజు తదితరులు పాల్గొన్నారు.



# మట్టి కుండల్లోనే బోనాలు సమర్పించాలి

**కుమ్మర సంఘం మండల అధ్యక్షుడు -చిలువేరు సైదులు**



**సంస్థాన్ నారాయణపురం, ఆగష్టు13(క్రైమ్ మిర్రర్):** శ్రావణ మాసం తొలి బోనాలను మండల వ్యాప్తంగా విజయవంతం చేయాలి మట్టి కుండల్లోనే బోనాలు సమర్పించాలి -- కుమ్మర సంఘం నారాయణపురం మండల అధ్యక్షులు సిలివేరు సైదులు విజ్ఞప్తి సంస్థాన్ నారాయణపురం మండల వ్యాప్తంగా శ్రావణ మాసం తొలి బోనాల కార్యక్రమాలను కుమ్మరులు, ప్రజలు సమష్టిగా విజయవంతం చేయాలని తెలంగాణ రాష్ట్ర కుమ్మర సంఘం మండల అధ్యక్షులు సిలివేరు సైదులు ఒక ప్రకటనలో విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, గ్రామాల్లో నిర్వహించే శ్రావణ మాసం బోనాల కార్యక్రమాల్లో ప్రతి ఒక్కరూ మట్టి కుండల్లోనే బోనాలు సమర్పించాలని కోరారు. మన పూర్వీకుల సంప్రదాయాన్ని కొనసాగిస్తూ, అమ్మవారికి నైవేద్యాన్ని కొత్త మట్టి కుండలోనే సమర్పించాలని సూచించారు. రాతి పాత్రలు, ఇతర ప్రత్యామ్నాయ పాత్రలను ఉపయోగించకుండా మట్టి కుండలను వినియోగించాలని అన్ని వర్గాల ప్రజలకు విజ్ఞప్తి చేశారు. మట్టి కుండల వినియోగం మన సంప్రదాయాన్ని కాపాడటంతో పాటు పర్యావరణ పరిరక్షణకు కూడా తోడ్పడుతుందని తెలిపారు. అలాగే శ్రావణ మాసం తొలి బోనాలను ప్రతి గ్రామంలో కుమ్మరులు భక్తిశ్రద్ధలతో సమర్పిస్తున్నందున, ఆయా గ్రామాల్లోని కుమ్మరి కుటుంబాలు, సంఘ సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాలను విజయవంతం చేయాలని కోరారు. “అమ్మవారికి నైవేద్యం -- కొత్త మట్టి కుండలోనే సమర్పిద్దాం; మన సంప్రదాయాన్ని, మన కుమ్మరి వృత్తిని, పర్యావరణాన్ని కాపాడుకుందాం” అని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమాన్ని మండలంలోని ప్రతి గ్రామంలో విజయవంతం చేయడానికి అన్ని వర్గాల ప్రజలు సహకరించాలని తెలంగాణ రాష్ట్ర కుమ్మరి సంఘం తరపున విజ్ఞప్తి చేశారు.

# బీసీ మహిళలకు 100 శాతం సబ్సిడీతో ఆటోమేటిక్ కుట్టు మిషన్లు పంపిణీ చేయనున్న ప్రజా ప్రభుత్వం.




**మొదటి ప్రాధాన్యతలో మేరు కులస్తులు ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య**

**ఆత్మకూరు(ఎం),ఆగస్టు13/క్రైమ్ మిర్రర్:** తెలంగాణ రాష్ట్రంలో ప్రజా పాలన ప్రభుత్వం బలహీన వర్గాల మహిళలకు స్వయం ఉపాధి కల్పించడమే లక్ష్యంగా 100 శాతం సబ్సిడీతో ఆటోమేటిక్ కుట్టు మిషన్ల పంపిణీ పథకాన్ని ప్రారంభిస్తున్నట్లు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య తెలిపారు. ఈ సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారికి, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ కి బీర్ల అయిలయ్య ప్రత్యేక ధన్యవాదాలు. ఈ పథకానికి ఆగస్టు 15వ తేదీ నుంచి సెప్టెంబర్ 15వ తేదీ వరకు బీసీ మహిళలు దరఖాస్తు చేసుకోవాలని ఆయన సూచించారు. ఈ పథకంలో ముఖ్యంగా మేర కులస్తులకు ప్రాధాన్యత ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. రాష్ట్రంలోని 119 నియోజకవర్గాల్లో ఒక్కో నియోజకవర్గానికి 1,000 మంది చొప్పున మొత్తం 1,19,000 మంది మహిళలకు ఈ కుట్టు మిషన్లను అందించే కార్యక్రమాన్ని ప్రభుత్వం చేపట్టిందన్నారు. 100 శాతం సబ్సిడీతో ఒక్కో ఆటోమేటిక్ కుట్టు మిషన్‌కు రూ. 12,000 చొప్పున ప్రభుత్వం ఖర్చు చేస్తుందని తెలిపారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, పెట్రోల్ పంపులు, ఇందిరా క్యాంటీన్లు, ఆర్టీసీ బస్సులు తదితర కార్యక్రమాల ద్వారా ఇప్పటికే ఉపాధి అవకాశాలను కల్పిస్తున్నామని, అదే విధంగా బీసీ మహిళలకు స్వయం ఉపాధి కల్పించేందుకు కుట్టు మిషన్ల పథకం ఎంతగానో ఉపయోగపడుతుందని బీర్ల అయిలయ్య అన్నారు. భవిష్యత్‌లో ఈ పథకాన్ని మరింత విస్తరించి మహిళలకు అదనపు ఉపాధి అవకాశాలు కల్పించేందుకు కృషి చేస్తామని తెలిపారు.

**మార్నింగ్ వాక్ ద్వారా ప్రజల వద్దకు సంక్షేమ పథకాలు:**

యాదాద్రి భువనగిరి జిల్లాలో ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు మార్నింగ్ వాక్ కార్యక్రమాల ద్వారా నేరుగా ప్రజల వద్దకు వెళ్లి వారి కుటుంబాలను సందర్శిస్తున్నారని బీర్ల అయిలయ్య తెలిపారు. ప్రజల సమస్యలు, అవసరాలను తెలుసుకుని వారికి అర్హత ఉన్న ప్రభుత్వ సంక్షేమ పథకాలను గుర్తించి, దరఖాస్తులు నమోదు చేసి సంబంధిత అధికారులకు అందజేస్తున్నామని పేర్కొన్నారు. స్వయం సహాయక సంఘాల మహిళలకు 30 రకాల ఉచిత రక్త పరీక్షలు: తెలంగాణ రాష్ట్రంలోని స్వయం సహాయక సంఘాల మహిళల ఆరోగ్య పరిస్థితిని తెలుసుకుని వారికి అవసరమైన వైద్య సేవలు అందించాలనే ఉద్దేశంతో తెలంగాణ డయాగ్నోస్టిక్స్ ద్వారా 30 రకాల రక్త పరీక్షలను ఉచితంగా నిర్వహించే కార్యక్రమాన్ని ప్రభుత్వం ప్రారంభించిందని బీర్ల అయిలయ్య తెలిపారు. ఈ కార్యక్రమాన్ని తెలంగాణ రాష్ట్రంలోనే మొదటగా ఆలేరు నియోజకవర్గంలో ప్రారంభించడం జరిగిందని ఆయన వెల్లడించారు. స్వయం సహాయక సంఘాల మహిళలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని ఉచిత రక్త పరీక్షలు చేయించుకోవాలని ఆయన కోరారు. సర్ కార్యక్రమంలో యాదాద్రి భువనగిరి జిల్లా ప్రథమ స్థానం: తెలంగాణ రాష్ట్రంలో నిర్వహిస్తున్న సర్ (రాజూవఎఖుశ్రీ ×త్వఅంఖజవ =వజఖంఖశీఅ) కార్యక్రమంలో యాదాద్రి భువనగిరి జిల్లా ప్రథమ స్థానంలో నిలిచిందని బీర్ల అయిలయ్య తెలిపారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించేందుకు కృషి చేసిన బిఎల్ఓలు, వారికి సహకరించిన బిఎల్ఎలకు ఆయన ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ప్రజలకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు చేరేలా, అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ ప్రయోజనాలు అందేలా ప్రజాప్రతినిధులు, అధికారులు, పార్టీ నాయకులు సమన్వయంతో పనిచేయాలని ఆయన పిలుపునిచ్చారు.

# ఎస్ ఐ ఆర్ లో పేరు తొలగిన ఓటర్లు ఆందోళన వద్దు....

**టి. రామకృష్ణ.....**




**శేరిలింగంపల్లి: క్రైమ్ మిర్రర్ :** ఎస్ ఐ ఆర్ ప్రక్రియలో ఓటర్ల జాబితా నుండి పేర్లు తొలగించబడిన వారు ఆందోళన చెందవద్దని సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు టి. రామకృష్ణ తెలిపారు. అధికారులు నోటీసు ఇచ్చిన సమయంలో జనన ధృవీకరణ, ఆధార్, 10వ క్లాస్ సర్టిఫికెట్ తదితర 12 రకాల పత్రాలతో అర్హత నిరూపించుకునే అవకాశం ఉందన్నారు. అర్హులైన ఒక్క ఓటు కూడా తొలగకుండా అధికారులు పారదర్శకంగా వ్యవహరించాలని డిమాండ్ చేశారు.

# మండల కాంగ్రెస్ అధ్యక్షుడిగా అశోక్..!!

**- కొత్త బాధ్యతలతో కాంగ్రెస్ శ్రేణుల్లో నూతనోత్సాహం**


**- సూరారం నాయకుల అభినందనలు**

**- కాంగ్రెస్ బలోపేతమే లక్ష్యం : అశోక్**

**క్రైమ్ మిర్రర్, భూపాలపల్లి ప్రతినిధి:** జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడిగా కట్కమ్ అశోక్ నియమితులైన సందర్భంగా సూరారం గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు ఆయనను మర్యాదపూర్వకంగా కలిసి ఘనంగా సన్మానించారు. అశోక్‌కు శాలువా కప్పి, పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలిపారు. మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడిగా కట్కమ్ అశోక్‌కు బాధ్యతలు అప్పగించడం పట్ల సూరారం గ్రామ కాంగ్రెస్ నాయకులు హర్షం వ్యక్తం చేశారు. పార్టీ పట్ల అంకితభావంతో పనిచేస్తూ, కార్యకర్తలకు అందుబాటులో ఉండే నాయకుడిగా అశోక్‌కు మంచి గుర్తింపు ఉందని వారు పేర్కొన్నారు. తాజాగా లభించిన బాధ్యతలతో మహాదేవపూర్ మండలంలో కాంగ్రెస్ పార్టీని మరింత బలోపేతం చేస్తారనే నమ్మకం తమకు ఉందన్నారు.

**పార్టీ బలోపేతమే లక్ష్యం..!!**

ఈ సందర్భంగా కట్కమ్ అశోక్‌ను సన్మానించిన సూరారం గ్రామ కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ.. పార్టీ తనపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటూ మండలంలో కాంగ్రెస్ పార్టీని మరింత బలోపేతం చేయాలని ఆకాంక్షించారు. గ్రామస్థాయి కార్యకర్తలతో సమన్వయం చేసుకుంటూ పార్టీ అభివృద్ధికి కృషి చేయాలని కోరారు. కట్కమ్ అశోక్‌కు మండల అధ్యక్ష బాధ్యతలు దక్కడం పట్ల సూరారం గ్రామ కాంగ్రెస్ శ్రేణుల్లో ఉత్సాహం నెలకొంది. రాబోయే రోజుల్లో మండలంలోని అన్ని గ్రామాల్లో పార్టీ కార్యక్రమాలను మరింత విస్తృతంగా నిర్వహిస్తూ, ప్రజలకు చేరువయ్యేలా చర్యలు తీసుకోవాలని నాయకులు పేర్కొన్నారు.





## ఎల్ నినో ప్రభావం వల్ల ఏర్పడిన నీటి ఎద్దడిని తట్టకోవడానికి నీటిని పొదుపుగా వాడుకొవాలి- సర్పంచ్ బీసు ధనలక్ష్మి

**ఆత్మకూరు(ఎం),ఆగస్టు13/క్రైమ్ మిర్రర్:** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండల కేంద్రంలో గురువారం రోజు మార్కెట్ యార్డ్ పక్కన బోరులో కొత్త మోటరు పైపులు వైరు స్టాటరు ఫిట్ చేయించి నీళ్లు పోయించడం జరిగింది. దీంతో పాత హరిజనవాడ మరియు శివాలయం వరకు ఒకటో వార్డు రెండో వార్డ్ కు నీళ్ల సమస్య తీరే అవకాశం ఉంది.గ్రామ ప్రజలు ఎల్ నినో ప్రభావం వల్ల నీటి ఎద్దడి ఏర్పడటం జరిగింది. గ్రామ ప్రజలు నీటిని వృధాగా చేయకుండా పొదుపుగా వాడుకోవాలని గ్రామ ప్రజలను కోరిన గ్రామ సర్పంచ్ బీసు ధనలక్ష్మి చందర్ గౌడ్.

## ఆత్మకూరు(ఎం)మండల కేంద్రంలో ఘనంగా 'హర్ ఘర్ తిరంగా' కార్యక్రమం

**ఆత్మకూరు(ఎం),ఆగస్టు13/క్రైమ్ మిర్రర్:** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండల కేంద్రంలో గురువారం రోజు 'హర్ ఘర్ తిరంగా' కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో దేశభక్తి, జాతీయ ఐక్యత మరియు దేశ సమగ్రతను చాటుతూ బీజేపీ నాయకులు, కార్యకర్తలు, యువత మరియు ప్రజలు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మండల పార్టీ అధ్యక్షులు గజరాజు కాశీనాథ్ మాట్లాడుతూ 'హర్ ఘర్ తిరంగా' కార్యక్రమం ద్వారా ప్రతి ఇంటిలో దేశభక్తి భావనను పెంపొందించడంతో పాటు, జాతీయ జెండా పట్ల గౌరవాన్ని చాటడమే లక్ష్యమని తెలిపారు. దేశ సమగ్రత, ఐక్యతను కాపాడేందుకు ప్రతి ఒక్కరూ తమ వంతు బాధ్యతను నిర్వర్తించాలని పిలుపునిచ్చారు.కార్యక్రమంలో ముఖ్య అతిథిగా ఆత్మకూరు(ఎం)సర్పంచ్ బీసు ధనలక్ష్మి,ఉప సర్పంచ్ మజ్జిగ నరేష్ పాల్గొని మాట్లాడుతూ భారత జాతీయ జెండా దేశ గౌరవానికి, ఐక్యతకు ప్రతీక అని పేర్కొన్నారు. స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను స్మరించుకుంటూ, దేశ అభివృద్ధి కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని అన్నారు. కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శులు గోరుపెల్లి మల్లారెడ్డి,మజ్జిగ లక్ష్మణ్ ఉపాధ్యక్షులు పరకాల రాంబాబు లోడి బద్రి భూత్ అధ్యక్షులు లోడ్ వెంకటయ్య పొడుగు వెంకటేశం అంబోజు కృష్ణ మెట్టి కృష్ణారెడ్డి వినోద్ బిజెపి నాయకులు బండారు సత్యనారాయణ కొల్లోజు శోభన్ బాబు యాస శ్రీనివాస్ రెడ్డి ఎరుకలు వాసుదేవ్ ఉప్పలయ్య గౌడ్ అంబోజ అంజయ్య బూడిది నరసింహ గజ్జెల్లి మధు గడ్డం స్వామి గుర్రం చైతన్య బీజేవైఎం నాయకులు పైల ప్రశాంత్ భాష బోయిన లింగయ్య బొజ్జ పవన్ నాయకులు,మండల నాయకులు,కార్యకర్తలు, యువత మరియు విద్యార్థులు పాల్గొన్నారు.



## ప్రజల సమస్యలపై కాంగ్రెస్ నాయకుల మార్నింగ్ వాక్ కార్యక్రమం

**ఆత్మకూరు(ఎం),ఆగస్టు13/క్రైమ్ మిర్రర్:** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండలం మరియు గ్రామంలో గురువారం రోజు ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య ఆదేశాల మేరకు ఆత్మకూరు(ఎం) మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు నిర్వహించిన మార్నింగ్ వాక్ కార్యక్రమంలో భాగంగా ప్రజలను నేరుగా కలిసి వారి సమస్యలను, ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలు తీరును అడిగి తెలుసుకున్నారు.పింఛన్లు, ఇందిరమ్మ ఇళ్లు, రేషన్, ఉచిత కరెంటు,రైతు సంక్షేమం, మహిళలు మరియు పేదల కోసం ప్రభుత్వం అమలు చేస్తున్న వివిధ సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికీ సక్రమంగా అందుతున్నాయా లేదా అనే విషయాలను ప్రజలను అడిగి తెలుసుకున్నారు. ప్రజలు సానుకూలంగా స్పందిస్తూ, నాయకులు తమ వద్దకు వచ్చి సమస్యలను నేరుగా




తెలుసుకోవడం పట్ల సంతోషం వ్యక్తం చేశారు. ప్రజల సమస్యలను క్షేత్రస్థాయిలో తెలుసుకుని, వాటిని సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించేందుకు కాంగ్రెస్ పార్టీ నాయకులు నిరంతరం కృషి చేస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# మంథని గడ్డపైకి పుట్ట మధు..!!

- స్వాగతం పలికిన గులాబీ శ్రేణులు
- పుట్ట మధు రాకతో బీఆర్ఎస్ శ్రేణుల్లో నూతనోత్సాహం
- నియోజకవర్గ రాజకీయాలు, పార్టీ బలోపేతంపై నేతల మధ్య చర్చ

**క్రైమ్ మిర్రర్, భూపాలపల్లి ప్రతినిధి:** విదేశీ పర్యటన ముగించుకుని స్వదేశానికి చేరుకున్న మంథని ముద్దుబిడ్డ, మాజీ ఎమ్మెల్యే పుట్ట మధుకు మహాదేవపూర్ మండల బీఆర్ఎస్ పార్టీ నాయకులు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ నాయకులు లింగంపల్లి శ్రీనివాసరావు, అన్కారి ప్రకాష్, పెండ్యాల మనోహర్, పోలుసాని వంశీవర్ధన్ రావు తదితరులు పుట్ట మధును కలిసి ఆత్మీయంగా స్వాగతం పలికి శుభాకాంక్షలు తెలిపారు. విదేశీ పర్యటన అనంతరం స్వదేశానికి చేరుకున్న పుట్ట మధును కలిసిన బీఆర్ఎస్ శ్రేణులు ఆయనతో ఆత్మీయంగా ముచ్చటించారు. ఈ సందర్భంగా పలు రాజకీయ, స్థానిక అంశాలపై నాయకుల మధ్య చర్చ జరిగినట్లు తెలిపారు. పుట్ట మధు నాయకత్వంలో మంథని నియోజకవర్గంలో బీఆర్ఎస్ పార్టీ మరింత బలోపేతం కావాలని మహాదేవపూర్ మండల నాయకులు ఆకాంక్షించారు. పార్టీ కార్యకర్తలు, నాయకులకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ ప్రజా



సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని కోరారు. మంథని నియోజకవర్గ అభివృద్ధి, ప్రజా సమస్యలపై పుట్ట మధు నిరంతరం స్పందిస్తూ ముందుకు సాగాలని బీఆర్ఎస్ నాయకులు పేర్కొన్నారు. ఆయన స్వదేశానికి తిరిగి రావడంతో పార్టీ శ్రేణుల్లో నూతన ఉత్సాహం నెలకొందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మహాదేవపూర్ మండలానికి చెందిన బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొని పుట్ట మధుకు ఘన స్వాగతం పలికారు.

# పీడీఎస్ బియ్యం అక్రమ రవాణాపై పోలీసుల నిఘా..!!

- 7 క్వింటాళ్ల పీడీఎస్ బియ్యం పట్టివేత
- బొలెరో సీజ్, ఇద్దరు అదుపులో
- పేదల బియ్యం అక్రమంగా తరలిస్తే ఊరుకునేది లేదు : ఎస్పై

**క్రైమ్ మిర్రర్, భూపాలపల్లి ప్రతినిధి:** పేదల కోసం ప్రభుత్వం అందిస్తున్న ప్రజా పంపిణీ వ్యవస్థ (పిడిఎస్) బియ్యాన్ని అక్రమంగా తరలిస్తున్న ఇద్దరు వ్యక్తులను మహాదేవపూర్ పోలీసులు పట్టుకున్నారు. వారి వద్ద నుంచి 7 క్వింటాళ్ల పీడీఎస్ బియ్యంతో పాటు బొలెరో వాహనాన్ని స్వాధీనం చేసుకున్నారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. ఆగస్టు 13, 2026 ఉదయం సుమారు 6 గంటల సమయంలో అందిన సమాచారం మేరకు పోలీసులు కాటారం వైపు నుంచి వస్తున్న బొలెరో వాహనాన్ని తనిఖీ చేశారు. వాహనంలో 14 ప్లాస్టిక్ బస్తాల్లో సుమారు 50 కిలోల చొప్పున మొత్తం 7 క్వింటాళ్ల పీడీఎస్ బియ్యం ఉన్నట్లు గుర్తించారు. స్వాధీనం చేసుకున్న బియ్యం విలువ సుమారు రూ.24,500గా పోలీసులు అంచనా వేశారు. ఈ వ్యవహారంలో బొమ్మ గణపతి, హనుమల గణపతి అనే ఇద్దరిని పోలీసులు అదుపులోకి తీసుకుని, బియ్యంతో పాటు వాహనాన్ని స్వాధీనం చేసుకున్నారు. అక్రమ రవాణాకు సంబంధించిన పూర్తి వివరాలపై పోలీసులు దర్యాప్తు కొనసాగిస్తున్నారు.

**అక్రమాలకు చెక్ పెట్టే దిశగా నిఘా..**

పేదలకు అందాల్సిన పీడీఎస్ బియ్యాన్ని అక్రమంగా తరలించడం, నిల్వ చేయడం లేదా విక్రయించడం చట్టరీత్యా నేరమని పోలీసులు స్పష్టం చేశారు. ఇలాంటి చర్యలకు పాల్పడే వారిపై కఠినమైన చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. మహాదేవపూర్ పరిధిలో పీడీఎస్ బియ్యం అక్రమ రవాణాపై నిరంతరం నిఘా కొనసాగిస్తున్నామని పోలీసులు తెలిపారు. ప్రజలకు అనుమానాస్పదంగా కనిపించే అక్రమ రవాణా, నిల్వ లేదా విక్రయాలపై సమాచారం ఉంటే 8712658116 నంబర్‌కు సమాచారం అందించాలని సూచించారు. సమాచారం అందించే వారి వివరాలను పూర్తిగా గోప్యంగా ఉంచుతామని పోలీసులు తెలిపారు.



# అవయవ దానం మహాదానం.. ప్రజల్లో అవగాహన పెరగాలి

### ప్రభుత్వ ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ శివరాం




**క్రైమ్ మిర్రర్ కల్వకుర్తి:** ప్రపంచ అవయవ దాన దినోత్సవాన్ని పురస్కరించుకొని కల్వకుర్తి ప్రభుత్వ ఆసుపత్రి ఆధ్వర్యంలో గురువారం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో అవయవ దానంపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ప్రభుత్వ ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ శివరాం ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి మున్సిపల్ చైర్పర్సన్ బృంగి రత్నమాల ఆనంద్ కుమార్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా చైర్పర్సన్ మాట్లాడుతూ "అవయవ దానం మహాదానం" అని పేర్కొన్నారు. అవయవ దానంపై చాలామందికి సరైన అవగాహన లేకపోవడంతో మూఢనమ్మకాల కారణంగా వెనుకడుగు వేస్తున్నారని తెలిపారు. బ్రెయిన్ డెడ్ అయిన వ్యక్తుల అవయవాలను దానం చేయడంతో పాటు, జీవించి ఉన్నప్పుడూ కొన్ని అవయవాలను అవసరమైన వారికి దానం చేయవచ్చనే విషయాన్ని ప్రజలకు విస్తృతంగా తెలియజేయాల్సిన అవసరం ఉందన్నారు. ఆన్లైన్ ద్వారా అవయవ దాన ప్రతిజ్ఞ చేసిన వారికి ఈ సందర్భంగా ప్రశంసాపత్రాలను అందజేశారు. అవయవ దానంపై విద్యార్థులు, ప్రజల్లో మరింత అవగాహన కల్పించేందుకు ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమన్నారు. ప్రభుత్వ ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ శివరాం మాట్లాడుతూ జీవించి ఉన్న వ్యక్తులు వైద్యపరంగా అనుమతించబడిన సందర్భాల్లో కిడ్నీ, కాలేయంలోని కొంత భాగాన్ని దానం చేయవచ్చని వివరించారు. బ్రెయిన్ డెడ్ అయిన వారి నుంచి గుండె, ఊపిరితిత్తులు, కిడ్నీలు, కాలేయం, పేగులు, క్లోమం, కార్నియా వంటి అవయవాలను దానం చేసి పలువురి ప్రాణాలను కాపాడే అవకాశం ఉంటుందని తెలిపారు. అలాగే మరణానంతరం దేహదానం చేయడం ద్వారా వైద్య విద్య అభ్యసించే వందలాది మంది విద్యార్థులకు ఉపయోగపడే అవకాశం ఉంటుందని డాక్టర్ శివరాం వివరించారు. అవయవ దానం, దేహదానంపై ఉన్న అపోహలను తొలగించి ప్రజల్లో శాస్త్రీయ అవగాహన పెంచాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కల్వకుర్తి డిప్యూటీ డీఎంహెచ్ఓ భీమా, జూనియర్ కళాశాల మున్సిపల్ వేణు, బీసీ సబ్ప్లాన్ రాజేందర్, దారమోని గణేష్, ఉదయ్ కుమార్, జూనియర్ కళాశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# మైనర్ బాలికపై అత్యాచారం.. నిందితుడికి 25 ఏళ్ల కఠిన కారాగార శిక్ష

### ఏడు వేల జరిమానా.. బాధితురాలికి ఐదు లక్షల పరిహారం

**నల్గొండ నిఘా ప్రతినిధి(క్రైమ్ మిర్రర్):** మైనర్ బాలికను అపహరించి అత్యాచారానికి పాల్పడిన కేసులో, నిందితుడికి నల్గొండ ఫాస్ట్‌ట్రాక్ కోర్టు 25 ఏళ్ల కఠిన కారాగార శిక్ష విధించింది. దీనితోపాటు ఏడు వేల జరిమానా చెల్లించాలని, బాధితురాలికి ఐదు లక్షల పరిహారం అందించాలని న్యాయస్థానం ఆదేశించింది. ఈ విషయాన్ని నల్గొండ జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ తెలిపారు. మిర్యాలగూడ రెండో పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలో 2020లో ఈ ఘటన చోటుచేసుకుంది. ఈ కేసుకు సంబంధించి నిందితుడిపై భారతీయ శిక్షాస్మృతిలోని అపహరణకు, సంబంధించిన నిబంధనలతో పాటు అత్యాచారం, బాలలపై లైంగిక నేరాల నిరోధక చట్టంలోని సంబంధిత సెక్షన్ల కింద కేసు నమోదు చేశారు. ఈ కేసులో కరీంనగర్ జిల్లా శంకరపట్నం మండలం కేశవపట్నం గ్రామానికి చెందిన, మహమ్మద్ జాకీర్ బాబా నిందితుడిగా ఉన్నాడు. పోలీసులు కేసును సమగ్రంగా దర్యాప్తు చేసి నేరానికి సంబంధించిన ఆధారాలను సేకరించారు. అనంతరం నిందితుడిపై న్యాయస్థానంలో అభియోగపత్రం దాఖలు చేశారు. విచారణ సందర్భంగా ప్రాసిక్యూషన్ సమర్పించిన ఆధారాలను పరిశీలించిన న్యాయస్థానం నిందితుడిని దోషిగా నిర్ధారించింది.

### రెండు నేరాలకు శిక్ష విధించిన న్యాయస్థానం

అపహరణ నేరానికి నిందితుడికి ఐదేళ్ల కఠిన కారాగార శిక్షతో పాటు, రెండు వేల జరిమానా విధించింది. జరిమానా చెల్లించని పక్షంలో అదనంగా మూడు నెలల సాధారణ కారాగార శిక్ష అనుభవించాలని ఆదేశించింది. బాలికపై అత్యాచారానికి సంబంధించిన బాలలపై, లైంగిక నేరాల నిరోధక చట్టం కింద 20 ఏళ్ల కఠిన కారాగార శిక్షతోపాటు ఐదు వేల జరిమానా విధించింది. జరిమానా చెల్లించని పక్షంలో అదనంగా ఆరు నెలల కఠిన కారాగార శిక్ష అనుభవించాలని తీర్పులో పేర్కొంది. భారతీయ శిక్షాస్మృతి, బాలలపై లైంగిక నేరాల నిరోధక చట్టం కింద వర్తించే శిక్షల్లో, అధికమైన శిక్ష అమలు కావాల్సి ఉండటంతో అత్యాచారం నేరానికి విధించిన 20 ఏళ్ల శిక్షను అమలు చేయాలని కోర్టు నిర్ణయించింది. రెండు శిక్షలు ఏకకాలంలో అమలు కానున్నాయి. దీనితో నిందితుడు మొత్తం 25 ఏళ్ల శిక్షకు బదులుగా, ఏకకాల శిక్షల నిబంధనల ప్రకారం 20 ఏళ్ల కఠిన కారాగార శిక్షను అనుభవించనున్నాడు.



### సిబ్బందికి ఎస్పీ పవార్ అభినందన

కేసులో సమర్థవంతంగా దర్యాప్తు నిర్వహించిన అప్పటి మిర్యాలగూడ రెండో పట్టణ పోలీస్ స్టేషన్ ఇన్‌స్పెక్టర్ డి. శ్రీనివాస్ రెడ్డి, కేసును న్యాయస్థానంలో సమర్థవంతంగా వాదించిన ప్రత్యేక పబ్లిక్ ప్రాసిక్యూటర్ వేముల రంజిత్ కుమార్, ఇన్‌స్పెక్టర్ జె. సోమ నర్సయ్య, కోర్టు విధుల్లో సమన్వయంతో పనిచేసిన జిల్లా నేర రికార్డుల విభాగం సీఐ శ్రీను నాయక్, సీడీవో బుర్రి అఖిల్, డి. రాగ్యా నాయక్, అనుసంధాన అధికారులు పి. నరేందర్, ఎన్. మల్లికార్జున్‌లను జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ అభినందించారు. మహిళలు, బాలికలపై నేరాలకు పాల్పడే వ్యక్తుల విషయంలో, నల్గొండ జిల్లా పోలీస్ శాఖ కఠినంగా వ్యవహరిస్తుందని ఎస్పీ తెలిపారు. నేరస్తులకు చట్ట ప్రకారం శిక్ష పడేలా దర్యాప్తు, న్యాయపరమైన ప్రక్రియలను సమర్థవంతంగా కొనసాగిస్తామని స్పష్టం చేశారు.

# ఆలేరులో 24 గ్రాముల డ్రై గంజాయి స్వాధీనం



**ఆత్మకూరు(ఎం),ఆగస్టు13/క్రైమ్ మిర్రర్:** యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు పట్టణంలోని కాటమయ్య నగర్‌లో బుధవారం సాయంత్రం ఎక్సైజ్ అధికారులు తనిఖీలు నిర్వహించి ఓ వ్యక్తి నుంచి 24 గ్రాముల డ్రై గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. ఆలేరు ఎక్సైజ్ సీఐ దీపిక ఆధ్వర్యంలో ఎస్సై నిరోషా, హెడ్ కానిస్టేబుల్ రాములు, కానిస్టేబుళ్లు గోపాల్‌రెడ్డి, వెంకటేశ్వర్లు, సోమేశ్వర్, నాగేంద్రబాబు, మహేష్ తదితర సిబ్బంది కలిసి తనిఖీలు చేపట్టారు. ఈ క్రమంలో అనుమానాస్పదంగా కనిపించిన వ్యక్తిని అదుపులోకి తీసుకుని తనిఖీ చేయగా 24 గ్రాముల డ్రై గంజాయి పట్టుబడింది.దీంతో గంజాయిని స్వాధీనం చేసుకుని సదరు వ్యక్తిపై కేసు నమోదు చేసినట్లు ఎక్సైజ్ అధికారులు తెలిపారు. గంజాయి అక్రమ రవాణా, విక్రయాలు, వినియోగంపై కఠిన చర్యలు తీసుకుంటామని అధికారులు హెచ్చరించారు.



# పల్లెర్లలో వన మహోత్సవం కార్యక్రమం

**ఆత్మకూరు(ఎం)ఆగస్టు13/క్రైమ్ మిర్రర్:** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండలం పల్లెర్ల గ్రామంలో వన మహోత్సవం కార్యక్రమంలో భాగంగా గురువారం రోజు గౌడ సంఘం సొసైటీ భూమిలో ఈత, ఖర్జూరం చెట్లు నాటడం జరిగింది.ఈ కార్యక్రమంలో సర్పంచ్ తండ మంజుల నరసింహ గౌడ్, ఉప సర్పంచ్ కానుకుంట్ల సారయ్య, వార్డు సభ్యులు అంబోజు రాములు, అంబోజు కృష్ణ, గౌడ సంఘం అధ్యక్షులు నోముల లక్ష్మయ్య, ఉపాధ్యక్షులు లోడి శ్రీహరి, కమిటీ మెంబర్ తండ మచ్చగిరి, ఫీల్డ్ అసిస్టెంట్ గుర్రం సురేష్, ఉపాధి హామీ సభ్యులు, వెంకటయ్య, యాదయ్య, చెన్నయ్య ,ప్రతాపరెడ్డి, ముసలయ్య,తదితరులు పాల్గొన్నారు.

# మహిళా క్రీడాకారులకు క్రీడా దుస్తుల పంపిణీ చేసిన సర్పంచ్ బీసు ధనలక్ష్మి చందర్ గౌడ్



**ఆత్మకూరు(ఎం),ఆగస్టు 13/క్రైమ్ మిర్రర్:** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండలం ఈషా ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఈనెల 16న హైదరాబాద్ ఎల్బీ స్టేడియంలో నిర్వహించనున్న రాష్ట్రస్థాయి మహిళల త్రోబాల్ పోటీలకు జిల్లా నుంచి ఎంపికైన ఆత్మకూరు(ఎం) గ్రామానికి చెందిన మహిళా క్రీడాకారులకు గ్రామ సర్పంచ్ బీసు ధనలక్ష్మి చందర్ గౌడ్ క్రీడా దుస్తులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ గ్రామీణ ప్రాంత మహిళా క్రీడాకారులను ప్రోత్సహించేందుకు ప్రతి ఒక్కరూ ముందుకు రావాలని, క్రీడల్లో రాణించి గ్రామానికి, జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. రాష్ట్రస్థాయి పోటీల్లో ఆత్మకూరు(ఎం)గ్రామ క్రీడాకారులు ప్రతిభ కనబరిచి విజయం సాధించాలని శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో గ్రామ మహిళలు, మహిళా క్రీడాకారులు, క్రీడాభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# దొడ్డి మణెమ్మకు ఘన సన్మానం

**క్రైమ్ మిర్రర్ కల్వకుర్తి:** జాతీయ మాల మహానాడు నాగర్‌కర్నూల్ జిల్లా మహిళా అధ్యక్షురాలిగా నియమితులైన దొడ్డి మణెమ్మను కల్వకుర్తి మున్సిపల్ కార్యాలయంలో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా కల్వకుర్తి మున్సిపల్ చైర్పర్సన్ రత్నమాల ఆనంద్ కుమార్, రేష్మ బేగం కలిసి దొడ్డి మణెమ్మను శాలువాతో సత్కరించి అభినందనలు తెలిపారు. నూతన బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహిస్తూ మహిళల సమస్యల పరిష్కారానికి, సామాజిక అభివృద్ధికి కృషి చేయాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో కల్వకుర్తి మాజీ సర్పంచ్ బృంగి ఆనంద్ కుమార్ పాల్గొని దొడ్డి మణెమ్మకు శుభాకాంక్షలు తెలిపారు. నాయకులు చిమ్ముల శ్రీకాంత్ రెడ్డి, కోడెల గణేష్, చిత్తారి శ్రీనివాసులు, మున్సిపల్ కార్యాలయ సిబ్బంది, జాతీయ మాల మహానాడు నాగర్‌కర్నూల్ జిల్లా ఉపాధ్యక్షులు రావుల శ్రీనివాసులు, తదితరులు పాల్గొని ఆమెకు అభినందనలు తెలియజేశారు.

